# ఎదురు చూపులు

వెన్నెలవాన కన్నులలోన ఎన్నడమ్మా ఇంకానూ...

    వెన్నలవాన కన్నులలోన ఎన్నడమ్మా ఇంకానూ...

కన్నెరత్నం జంటకూడి కాననితీరం చేరింది

ముద్దులతల్లి మురిపాలవల్లి గృహలక్ష్మై విలసిల్లింది

పావురమై ఎగిరొస్తుందో చిలుకపలుకులె వినిపిస్తుందో

మరువపుమొలకై ముత్యపుజల్లై నా మదిలోన అమృతం కురిసే

వెన్నెలవాన కన్నులలోన ఎన్నడమ్మా ఇంకానూ...

నాన్నకూతురని అమ్మంటె - అమ్మ కీర్ష్మ అని నాన్నంటె

ఇద్దరివాదన తప్పేనంటూ మధ్యనచేరి ముద్దులు కురిసే

    వెన్నెలవాన కన్నులలోన ఎన్నడమ్మా ఇంకానూ....

(కూతురికి పెళ్ళిచేసి విదేశాలకు కాపురానికి పంపిన ఓ తల్లి,

మళ్ళీ తన కూతురిని ఎప్పుడు చూడగలనా అని వేదన

చెందినప్పుడు తొణకిన భావం.) -- **జి.ఎస్. లక్ష్మి**